

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

27 ఫిబ్రవరి 2026    పేజీలు : 08




# మేయర్‌గా దేవరకొండ సుజాత ఏకగ్రీవం

- నూతన మేయర్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కోటంరెడ్డి
- మేయర్ ఎన్నికకు డుమ్మా కొట్టిన వైసీపీ
- నగరాభివృద్ధికి కృషి చేస్తా : మేయర్ డి.సుజాత



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ నూతన మేయర్‌గా 53వ డివిజన్ కార్పొరేటర్ దేవర కొండ సుజాతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా, జాయింట్ కలెక్టర్ వెంకటే శ్వర్లు నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం సమావేశ మంది రంలో మేయర్ ఎన్నిక ప్రక్రియను చేపట్టారు. గురువారం ఉదయం 11 గంటలకు ఆయన ఎన్నికల ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ 53వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సుజాత పేరును మేయర్ అభ్యర్థిగా ప్రతిపాదించగా, 24వ డివిజన్ కార్పొరేటర్ బద్దేపూడి నరసింహ గిరి బలపరిచారు. వైఎస్ ఆర్‌సీపీ నుంచి ఎవరు హాజరు కాకపోవడంతో తెలుగుదేశం పార్టీకి చెందిన 53వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సుజాత మేయర్ అభ్యర్థిగా బరిలో ఉండడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. దీంతో ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు, 53వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సుజాతను మేయర్‌గా ప్రకటిస్తూ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. నగరపాలక సంస్థలో జరిగిన ప్రత్యేక సమావే శం మేయర్ ఎన్నికకు వైఎస్‌ఆర్సిపికి చెందిన కార్పొరేటర్లు ఎవరు కూడా హాజరు కాకపో వడం విశేషం. ఈ సమావేశానికి మాజీ మేయర్ పొట్లూరి స్రవంతి మాత్రమే హాజ రయ్యారు. వైయస్‌ఆర్సీపీ సభ్యులు సమావే శానికి హాజరు కాకపోవడంతో తక్కువ సమయంలో మేయర్ ఎన్నిక ఏకగ్రీవమై ముగిసింది. నూతన మేయర్‌గా ఏకగ్రీ వంగా ఎన్నికైన దేవరకొండ సుజాతను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టర్ వేమిరెడ్డి

-మిగతా 2లో





# మండుతున్న ఎండలు

## రోడ్లపై వాహనదారుల అవస్థలు - నీడ కోసం ఆరాటం

**నగరంలో ఈ ఏడాది వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం నుంచే మండే ఎండలు మొదలవడంతో రోడ్లపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే, మే నెలలో ఎండలు ఎలా ఉంటాయోనని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.**

**నెల్లూరు/బారకాసు, మేజర్‌న్యూస్ :**

ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు బయటకు వెళ్లా లంటే తప్పనిసరిగా తలకు క్యాప్, మాస్క్, స్కార్ఫ్‌లు ధరించడం సాధార ణంగా మారింది. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం కష్టమైపోయింది. కొందరు సూర్యరశ్మి నుంచి రక్షణ కోసం పూర్తిగా ముఖం కప్పుకొని ప్రయాణిస్తున్నారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో సరైన బస్ షెల్టర్లు లేకపోవడం, ప్రయాణీకులు

-మిగతా 2లో

# కదం తొక్కిన జనం

## అధినేత జగన్ రాకతో.. కార్యకర్తల్లో నూతనోత్సాహం






**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రాజంపేట మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ మనవడు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి కుమారుడు వివాహానికి హాజరయ్యేందుకు విచ్చేసిన సందర్భంగా.. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కదం తొక్కారు. రెట్టింపు ఉత్సాహంతో ఘన స్వాగతం పలికారు.**



# ఒక్క నిమిషం.. విద్యార్థులకు శాపం !

## ఈ ఏడాది ఇంటర్ పరీక్షల్లో.. అధికారులు నడమంత్రపు నిబంధనలు

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

ఈ ఏడాది ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల్లో ప్రభుత్వ అధికారులు కొన్ని నడమంత్రపు నిబంధనలు పెట్టారని పలువురు విద్యా ర్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఒక్క నిమిషం ఆలస్యమైనా.. పరీక్షకు అనుమతించబోమని చెప్పడం విడ్డూరంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే నెల్లూరు జిల్లాలో ఎక్కడా కూడా విద్యార్థులు ఆలస్యంగా వచ్చినట్లు జరగకపోయినప్పటికీ ఈ నిబంధన మాత్రం సరైంది కాదని పలువురు విమ ర్శలు గుప్పిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య వల్లనో, ఇంకేదై నా కారణాలు వల్లనో ఒక్క నిముషం ఆలస్యమనేది పెద్దగా పట్టించుకోకూడని విషయం. ఈ ఏడాది ఇంట ర్ బోర్డు అధికారులు ఆ నిబంధన పెట్టడం మాత్రం పలు ప్రాంతాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాలలోని పరీక్ష కేంద్రానికి ట్రాఫిక్‌లో చేరుకోవడం ఒక ఎత్తయితే, ఆయా పరీక్ష కేంద్రంలో

-మిగతా 2లో

> ఒక వర్గం నాయకులు..
> మరొక వర్గం నాయకుల
> పనులపై ఆదిపత్యం
> చేసేందుకు కుట్రలు
>
> వర్గపోరు స్థానిక సంస్థల
> ఎన్నికలపై పడేనా..?



# జలదంకి పంచాయతీ టీడీపీలో.. వర్గపోరు

**జలదంకి, మేజర్‌న్యూస్ :**

మండల కేంద్రమైన జలదంకి పంచాయతీ టీడీపీలో వర్గపోరు పతాక స్థాయికి చేరింది. ఈ పంచాయతీలో రెండు వర్గాలు ఉండడంతో ఒకవర్గం.. మరొక వర్గంపై ఆధిపత్యం చలాయించేందుకు ప్రయత్నాలు చేస్తుండడంతో, ఒక వర్గం అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ పంచాయతీలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే టీడీపీకి చెందిన రెండు వర్గాలు ఈ పనులు దక్కించుకుని పనులు చేస్తున్నారు. అయితే ఒక వర్గం.. మరొక వర్గం చేపడుతున్న పనులపై ఆదిపత్యానికి ప్రయత్నించడం, అధికారులతో ఆ పనులపై చర్చించడం, బిల్లులు ఆపించటం, ఆ పనుల గురించి ఎమ్మెల్యే వద్ద చాడీలు చెప్పడం లాంటివి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జలదంకి పంచాయతీలో టీడీపీ ఈ వర్గపోరుతో క్యాడర్ కూడా ఎటువైపు వెళ్ళాలో తెలియక ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. రెండు వర్గాలు ఒకరికి ఒకరు సమన్వయం లేకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే అధికారులు సైతం ఒక వర్గానికి కొమ్ముకాస్తూ.. మరొక వర్గానికి చెందిన వ్యక్తుల పనుల బిల్లులు ఆపించడం, బిల్లులు చేయకపోవడం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ వర్గపోరు ఇలానే ఉంటే మండలంలోని పెద్ద పంచాయతీలో ఒకటి అయిన జలదంకిలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకుంటాయి. ఇదిలాగే ఉంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరిస్థితి ఏమిటని కార్యకర్తలు మదనపడుతున్నారు. ఈ వర్గపోరు ఇలాగే కొనసాగితే.. జలదంకి పంచాయతీలో టీడీపీ పట్టు కోల్పోయి ఓటమి పాలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. జలదంకి పంచాయతీ టీడీపీలో వర్గపోరును జలదంకి చెందిన ఒక నేత, కమ్మవారిపాలెం పంచాయతీకి చెందిన ఒక నేత ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది.

ఏది ఏమైనప్పటికీ ఈ పంచాయతీలో వర్గపోరు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఈ పంచాయతీని టీడీపీ వదులుకోవాల్సి వస్తుందని స్వయంగా పంచాయతీలోని టీడీపీ కార్యకర్తలు, తెలుగు తమ్ముళ్లు చర్చించుకోవడం కనిపిస్తుంది. ఇప్పటికైనా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జలదంకి పంచాయతీపై దృష్టి పెట్టి పంచాయతీలోని వర్గపోరు, అసంతృప్తులను బుజ్జగించాల్సిన అవసరం ఉంది.

# కదం తొక్కిన జనం

## అధినేత జగన్ రాకతో.. కార్యకర్తల్లో నూతనోత్సాహం






**నెల్లూరు రూరల్/ కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రాజంపేట మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ మనవడు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి కుమారుడు వివాహానికి హాజరయ్యేందుకు విచ్చేసిన సందర్భంగా.. జిల్లా పార్లమెంటు సభ్యులు, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్, నియోజకవర్గాల ఇంచార్జ్‌లు, శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, వైసీపీ రాష్ట్ర, జిల్లాస్థాయి, వివిధ హోదాల్లో పనిచేస్తున్న నాయకులతో కలిసి వెళ్ళి జగన్మోహన్ రెడ్డికి గురువారం వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పూజితమ్మలు ఘన స్వాగతం పలికారు. వైఎస్ జగన్ రాక సందర్భంగా రెండు రోజుల నుండి రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్‌కుమార్ రెడ్డితో కలిసి ఏర్పాట్లను జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యవేక్షించారు.

### జగన్ రాకతో.. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు :

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వివాహానికి హాజరయ్యేందుకు విచ్చేసిన సందర్భంగా వేలాదిగా కార్యకర్తలు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. కనపర్తిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలోని హెలిపాడ్ నుండి విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ వరకు దారి పొడవునా జగన్‌కి జన నీరాజనం పలికారు. వైస్ జగన్‌ని గజమాలతో నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతించారు. జగన్మోహన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికేందుకు జిల్లావ్యాప్తంగా తరలివచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో రహదారులు కిటకిటలాడాయి. జగన్ కోసం దారి పొడవునా వేచి చూసి, చేతులు ఊపుతూ, చప్పట్లు చరుస్తూ, తమ ఆనందాన్ని మహిళలు వ్యక్తం చేశారు. 'జై జగన్' అంటూ నినాదాలతో హెలిపాడ్ నుండి వీపీఆర్ కళ్యాణ మండపం వరకు యువత పెద్ద ఎత్తున చేరుకున్నారు.

జగన్ పర్యటన ఆద్యంతం కనుపర్తిపాడు నుండి విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ వరకు హోరెత్తింది. జగన్ పర్యటన అనుకున్న దానికన్నా ఉత్సాహంగా, స్వాగతం పలకడానికి భారీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వచ్చారు. వారిలో జగన్ జోష్ నింపారు. వైఎస్ ఆర్సిపి మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్‌కు స్వాగతం పలికారు.

# మండుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి)



నిలబడేందుకు చెట్లు కూడా తక్కువగా ఉండటం వల్ల ప్రజలు ఎండలోనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెమటలు కారుతూ వాహనాల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎండ తాకిడితో దాహం తీర్చుకోవడానికి ప్రజలు ఎక్కువగా కొబ్బరి నీళ్లు, పుచ్చకాయ ముక్కలు, చల్లని జ్యూస్‌లు తాగుతూ ఉపశమనం పొందుతున్నారు. వీధి పక్కన ఉన్న కొబ్బరి బండ్లు, జ్యూస్ సెంటర్ల వద్ద కస్టమర్ల రద్దీ పెరిగింది. ప్రజల అభిప్రాయం ప్రకారం నగరంలో మరిన్ని చెట్లు నాటడం, ప్రధాన ప్రాంతాల్లో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయడం అత్యవసరమని కోరుతున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వేసవి మరింత పెరగనున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అవసరం లేకుండా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం మంచిదని సూచిస్తున్నారు.

# ఒక్క నిమిషం.. విద్యార్థులకు శాపం !

(మొదటి పేజీ తరువాయి)

పెట్టే నిబంధనలను తట్టుకోవడం విద్యార్థులకు అగ్నిపరీక్షలా మారిందని పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విమర్శలు గుప్పిస్తున్నారు. విద్యార్థులు వారి వ్యక్తిగత అలవాట్లు, ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని వాటర్ బాటిల్స్ తీసుకొనిపోవడం అనవాయితీ. అయితే కొన్ని పరీక్ష కేంద్రాలలో వాటర్ బాటిల్స్‌ను అనుమతించకపోవడం విడ్డురంగా ఉందని పలువురు వ్యాఖ్యానించారు. ఆ వాటర్ బాటిల్స్‌లో కొంత మంది విద్యార్థులు మజ్జిగ, గ్లూకోస్ వాటర్ ఆరోగ్యం రీత్యా తీసుకొనిపోతే నిబంధనలు పేరుతో వాటిని అనుమతించకపోవడం మంచిది కాదని పలువురు ఆరోపించారు. కొన్ని పరీక్ష కేంద్రాలలో స్క్వాడ్ సభ్యులు పరిశీలించడం వరకు అయితే పరవాలేదు కానీ, పరీక్ష రాస్తున్న విద్యార్థుల పక్కన కూర్చొని, వెనుకాల నిలబడి పెద్దగా ఫోన్లు మాట్లాడటం, ఇన్విజిలేటర్స్ అరవడం ఇవన్నీ స్క్వాడ్ అధికారులు నడమంత్రపు చేష్టలకు విద్యార్థులకు అంతరాయం జరుగుతుందని పలువురు విద్యార్థుల తల్లితండ్రులు పేర్కొన్నారు. ఇలాంటి నిబంధనలు కార్పొరేట్ కాలేజీలలో కూడా పెడితే బాగుంటుందని తెలిపారు. ఇటీవల జరిగిన ఇంటర్ ప్రాక్టీకల్స్ పరీక్షల్లో కాపీయింగ్‌తో జరిగిన, అసలు కాలేజీలలో ల్యాబ్‌లే లేకుండా ప్రాక్టికల్ నిర్వహించకుండా పరీక్షలు నిర్వహించిన ఇంటర్ బోర్డు అధికారులు ఇప్పుడు ఉపయోగం లేని నడమంత్రపు నిబంధనలు పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం కరెక్ట్ కాదని పలువురు పేర్కొన్నారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించడంలో ఎవరు తప్పు పట్టరని, విద్యార్థులను అసౌకర్యానికి గురి చేసే విధంగా నిబంధనలు పెట్టడం సరైంది కాదని పలువురు పేర్కొన్నారు.

# మేయర్‌గా దేవరకొండ సుజాత ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి)



పట్టాభిరామిరెడ్డి, ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ తహసీన్, కార్పొరేటర్లు కర్తం ప్రతాప్‌రెడ్డి, మూలె విజయ భాస్కర్ రెడ్డి,అవినాష్, శ్రీనివాసులు రెడ్డి, జ్యోతి ప్రియా, పిండి శాంతి శ్రీ, దాసరి అమృత, భీమినేని మురహరి, చెక్క అహల్య, చేజర్ల మహేష్ బాబు, తెలుగుదేశం పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఆమెకు అభినందనలు తెలిపారు. నూతన మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవరకొండ సుజాతను తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆమె బంధుమిత్రులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన దేవరకొండ సుజాత మాట్లాడుతూ.. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి అగ్ర నాయకులు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు అందరి సహకారంతో నగరాభివృద్ధి చేస్తానని తెలిపారు. నగరంలో ఉన్న సమస్యలు తనకు కొన్ని తెలుసని, వాటన్నిటిని అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్, నగర పాలక సంస్థ కౌన్సిల్ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వం కార్యకర్తలకు భరోసా

## స్వచ్ఛందంగా స్వీకరించాలి : నలిశెట్టి పిలుపు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ సభ్యత్వం స్వీకరించిన కార్యకర్తలకు తగిన భరోసా ఉంటుందని, అందరూ స్వచ్ఛందంగా తమ పార్టీ సభ్యత్వం స్వీకరించాలని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆయన గురువారం ఆత్మకూరులోని పార్టీ కార్యాలయంలో జనసేన సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ జనసేన ఉద్యమి సభ్యత్వనమోదు ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయని, మార్చి 10వతేదీ వరకు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఈకార్యక్రమానికి 2కోట్ల రూపాయల విరాళం ప్రకటించారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజాఉద్యమాలను ముమ్మరంగా నిర్వహిస్తూ కార్యకర్తలకు నిరంతరం అండగా నిలుస్తున్న శ్రీధర్ సభ్యత్వం స్వీకరించేవారు చెల్లించాల్సిన 200రూపాయల రుసుమును తానే భరించేలా నిర్ణయించి ప్రకటించారు. పార్టీసభ్యులుగా సభ్యత్వం పొందేవారికి పార్టీపరంగా తగిన గుర్తింపు, గౌరవం ఉంటాయని, పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్య, పార్టీకమిటీల్లో బాధ్యతలు పొందే అవకాశం ఉంటుందన్నారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేలా శిక్షణలుంటాయని కూడా శ్రీధర్ వివరించారు. దాంతోపాటు 5లక్షల రూపాయల ప్రమాదబీమా సౌకర్యం జనసేన కార్యకర్తల కుటుంబాలకు భరోసాగా ఉంటుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని జనసేన సాధ్లను సంప్రతించి అన్నివర్గాల వారు స్వచ్ఛందంగా జనసేన కుటుంబంలో చేరాలని, సరికొత్త రాజకీయవ్యవస్థలో భాగస్వామ్యులు కావాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్జరాప్రహార్ (గంజాయి) పై అవగాహనా



**రాపూరు, మేజర్‌న్యూస్ :** యువతను పెడత్రోవా పట్టిస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్న వర్జరాప్రహర్ (గంజాయి) వినియోగంపై రాపూరు పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం రాపూరులోని కోరా సెంటర్లో ప్రజలకు గంజాయి వినియోగంతో జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో, ఏ విధంగా కుటుంబాలు వీధిని పడుతున్నాయో, యువత ఏ విధంగా క్రిమినల్ మైండ్ సెట్‌తో వ్యవహరిస్తూ సమాజానికి కొరకరాని కొయ్యగా తయారవుతున్నారు అనే అంశాలపై ప్రజలకు రాపూరు ఎస్ఐ ఎం.వెంకటరాజేష్ క్షుణ్ణంగా వివరిస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గంజాయి వినియోగించడంతోపాటు అక్రమంగా విక్రయించడం కూడా చట్టరీత్యా నేరమని అటువంటి కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రాజేష్ వివరించారు. అదేవిధంగా ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరుగుతున్న, రవాణా జరుగుతున్న వివరాలను పోలీసులకు తెలియజేస్తే వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచడం జరుగుతుందని ప్రజలకు ఎస్ఐ వెంకట రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుమధ్యలో కారు రివర్స్..

# బైక్ ఢీకొని యువకుడు మృతి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారి 16లో గొలగముడి క్రాస్ రోడ్ సమీపంలో కారు రివర్స్ చేయడంతో బైక్ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం, గూడూరు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న కారు రోడ్డుమధ్యలో ఆపి రివర్స్ చేయగా, అదే దిశలో వస్తున్న బైక్ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పెనం అఖిల్ (17) అక్కడికక్కడే మృతి చెందగా, కట్టేటి నిరంజన్ (21) గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై వి.సత్రం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్లకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

## సీపీఐ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు డిమాండ్



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్‌లు డిమాండ్ చేశారు. గురువారం విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మీటర్ రీడర్స్ విస్తృత సమావేశం స్థానిక రామకోటయ్య భవన్‌లోని ఏఐటీయూసీ (సిపిఐ)జిల్లా కమిటీ కార్యాలయం నందు జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు అరిగెల సాయి, శంకర్ కిషోర్‌లు మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్స్ వస్తున్న తరుణంలో మీటర్ రీడర్స్ ఉద్యోగానికి భంగం వాటిల్లే ప్రమాదం ఉన్నందున విద్యుత్ సంస్థను నమ్ముకొని గత 20 సంవత్సరాలు పైబడి పనిచేస్తున్న మీటర్ రీడర్లందరికీ ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ఇటు యాజమాన్యం, అటు ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం మీటర్ రీడర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ హజరత్ వలి మాట్లాడుతూ.. విద్యుత్ పంపిణీ సంస్థను నమ్ముకొని గత 20 ఏళ్ళుగా పనిచేస్తూ మోకాళ్ళు అరిగే విధంగా రీడింగ్స్ తీసి తీవ్ర అనారోగ్యాల బారిన పడినప్పటికీ విద్యుత్ సంస్థ అభివృద్ధిలో మీటర్ రీడర్స్ పాత్ర ఎంతో కీలకం ఉందని, ఏదో ఒక రోజు విద్యుత్ సంస్థ విలీనం అవుతామనే ఆశతోఎదురుచూస్తున్న మీటర్ రీడర్స్‌కు విద్యుత్ యాజమాన్యం తలపెట్టిన స్మార్ట్ మీటర్ల వల్ల ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, ఈ పరిస్థితుల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన మీటర్ రీడర్లకు విద్యుత్ సంస్థలో ప్రత్యామ్నాయ మార్గం కల్పించాలని ఎన్నోసార్లు యాజమాన్యానికి, ప్రభుత్వానికి విన్నవించుకున్నప్పటికీ, మీటర్ రీడర్స్ సమస్యను దీర్ఘకాలికంగా అమలు కాకుండా పట్టించుకోవడం లేదని, ఈనెల 2, 3, 4 తేదీల్లో విజయవాడలో పెద్ద ఎత్తున రాత్రింబగళ్ళు ధర్నా చేయగా యాజమాన్యం స్పందించి సంస్థలోనే తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే యాజమాన్యం అమలు చేసి, సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నెల్లూరు జిల్లా మీటర్ రీడర్స్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా గొల్లపల్లి తాల్సన్ బాబు, కార్యదర్శిగా బాలకృష్ణ, కోశాధికారిగా దామోదర్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మీటర్ రీడర్స్ అసోసియేషన్ నాయకులు ఆర్.బాలకృష్ణ, ఫిరోజ్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలపట్ల స్పందించని ప్రభుత్వం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల న్యాయమైన కోర్కెలు ఆమోదించాలని, సమస్యలు పరిష్కరించాలని, పూర్తిసమయం కేటాయించి విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి తగదని, తాము పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత విచారకరమని, ఇచ్చిన హామీలను మరిచిపోవడం తగునా అని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. తమ ఉద్యమంలో భాగంగా వారంతా గురువారం నెల్లూరుకు తరలివెళ్ళి నిరాహారదీక్షల్లో పాల్గొన్నారు. డిమాండ్ల సాధనకోసం సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రకమిటీ పిలుపుమేరకు సోమవారం ఆత్మకూరులోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు సామూహికంగా రిలేనిరాహారదీక్షలు ప్రారంభించారు. శిబిరాన్ని సిఐటియు మండల శాఖ అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, జిల్లా నాయకుడు కొండమూరు హజరత్తయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.రాధలు ప్రారంభించి ప్రసంగించారు. తమ ఉద్యమంలో భాగంగా సోమవారం రాష్ట్రంలోని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాలవద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, రిలేదీక్షలు నిర్వహించారని, 24వతేదీన అంగన్‌వాడీ సహాయకులు రిలేనిరాహారదీక్షలు నిర్వహించారని, 25వతేదీన జిల్లాలోని ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, 26వతేదీన అంగన్‌వాడీ సహాయకులు రిలేదీక్షలు నిర్వహించారని, 27వతేదీన కలెక్టరేట్ల ఎదుట రిలేదీక్షలు నిర్వహించనున్నామని, మార్చి1వతేదీ ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టి 2వతేదీన విజయవాడలో మహాధర్నా నిర్వహించేలా రాష్ట్ర సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కమిటీ నిర్ణయించగా ఈమేరకు రిలేదీక్షలు ప్రారంభించామని వారు తెలిపారు. చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యను అందిస్తూ గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కనీసవేతనాలు కూడా లభించడంలేదంటూ గతంలో అనేక పోరాటాలు చేశామని, 43రోజులపాటు నిరవధిక సమ్మెకూడా చేశామని, నాడు వైసిపి పాలకులు తూతూమంత్రపు హామీలిచ్చి సమ్మె విరమింపజేశామని, వేతనాలు పెంచలేదని, ఆనాటి సమ్మె సందర్భంగా అప్పటి ప్రతిపక్షనేతలు, నేటి పాలకులు నారాచంద్రబాబునాయుడు, నారా లోకేష్ తదితరులు అంగన్‌వాడీలకు తాము అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని హామీఇచ్చినా నేటికి అతీగతీ లేదని వారు పేర్కొన్నారు. దాంతో మళ్ళీ ఉద్యమం అనివార్యమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, 26వేలరూపాయల కనీస వేతనాలివ్వాలని, మినీ అంగన్‌వాడీలను మెయిన్‌లుగా మార్చాలని, పెన్షన్ అమలుచేయాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమపథకాలు వర్తింపజేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ 5లక్షలరూపాయలకు పెంచాలని, అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, యాప్‌లబెడద తొలగించి ఒకే యాప్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ నాయకులు ఆర్.సుప్రజ, ఎస్.విజయమ్మ, ఏ.మస్తానమ్మ, జి.పద్మావతి, కె.విజయలక్ష్మి, పి.సావిత్రి, డి.పుష్పకళ, సి.హెచ్.రూతమ్మ, ఎస్.భారతి, డి.కుసుమ, భాగ్యలక్ష్మి, జమీలా, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులను కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలన





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఆమంచర్ల గ్రామ పంచాయతీ మన్నవరప్పాడు, గోటురువారికండ్రిగ గ్రామాలకు సాగునీరు అందజేసేందుకు జిగ్మా కంపెనీ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా 30లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత 30ఎళ్లుగా ఆమంచర్ల గ్రామ పంచాయతీ మన్నవరప్పాడు, గోటురువారికండ్రిగ గ్రామాలలో దాదాపు 300 ఎకరాల పొలాలలో సాగు కోసం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా జిగ్మా కంపెనీ ద్వారా సిఎస్ఆర్ ఫండ్స్ 30లక్షల రూపాయల నిధులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు తీసుకురావడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తునందుకు నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన నా ప్రత్యేక తెలియజేశారు. అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి పి4 కార్యక్రమంలో భాగంగా 30లక్షల రూపాయల నిధులు కేటాయించిన జిగ్మా కంపెనీకి, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, నగర కార్పొరేషన్ కమిషనర్ వైఓ నందన్‌కి ఆమంచర్ల గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ జలదంకి సుధాకర్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు నాయుడు (జీవీఎన్), మల్లినేని వేణు నాయుడు, నెట్టం చిరంజీవి నాయుడు, వాకా వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు నాయుడు, మురళి నాయుడు, దాసరి అశోక్, రఘురామయ్య, నంబూరు పిచ్చి నాయుడు, పుట్టయ్య, గంగయ్య యాదవ్, ప్రతాప్ నాయుడు, సుధాకర్ నాయుడు, ప్రసాద్ నాయుడు, గుడి మస్తానయ్య, సయ్యద్ బాబు, గుంటి రమేష్, రఘురామయ్య, కూకటి వెంకట కృష్ణయ్య, వంగపాటి విజయ్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ ఆకస్మికంగా తనిఖీ

## ప్రయాణికులకు మెరుగైన వసతి అందించడమే మా లక్ష్యం : ఆర్టీసీ ఆర్ఎం షమీమ్




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కావలి పట్టణంలో బస్టాండు చుట్టుపక్కల ప్రదేశాలను, షాపింగ్ కాంప్లెక్స్‌లను తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా పర్యవేక్షించి ఆర్టీసీ డిఎం, సీఐలతో కలసి పలు అంశాలపై చర్చించి అక్కడ షాపులో అపరిశుభ్రంగా మురికి ప్రాంతాలను సందర్శించి పరిశుభ్రంగా ప్రతిరోజు పర్యవేక్షణ ఉండాలని తగు సూచనలు సలహాలు చేశారు అనంతరం ఆర్టీసీ ఆర్ఎం షమీమ్ మాట్లాడుతూ.. కావలి పట్టణంలోని కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కావలి డిపో నుంచి 25 సర్వీసులు నూతనంగా వేయడం జరుగుతుందని ఈ సర్వీసులో ప్రయాణికులు క్షేమంగా వెళ్లి గుడిని దర్శించుకొని రావచ్చునని ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని ఎక్కడ కూడా అసౌకర్యాలకురికాకుండా ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే కృష్ణపట్నం పోర్టు వారు ప్రయాణికుల సౌకర్యార్థం కుర్చీలు వితరణ చేశారని, వాటిని కూడా ప్రయాణికులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని బస్సులు ఆలస్యంగా ఉన్నప్పుడు కుర్చీలో శ్వేత తీర్చవచ్చుని తెలిపారు. అలాగే కావలి రోటరీ క్లబ్ వారు ప్రయాణికులకు వాటర్ ప్లాంట్‌ను వితరణగా అందిస్తున్నట్లు దానికి సంబంధించిన స్థలాన్ని ఆర్టీసీ వారు ప్రొవైడ్ చేశారని,అలాగే బస్టాండ్ ఆవరణలో ప్రజలకు కావాల్సిన మంచినీటి వసతిని కూడా అందిస్తున్నట్లు తెలిపారు. బస్టాండ్ ఆవరణం పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికుల కాంట్రాక్టర్కు తగు సూచనలు అందివ్వడం జరిగిందని, ఆర్టీసీ ప్రాంగణం ప్రజల సౌకర్యార్థం కావలి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ క్లీనర్ గ్రీన్ గా ఉండేందుకు ప్రజలకు ఎక్కడ అసౌకర్యం లేకుండా చూసేందుకు తగు సౌకర్యాలు ఆర్టీసీ కల్పిస్తుందని, మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కూడా అందించడం వలన ప్రభుత్వం మహిళలు ఎక్కువ సంఖ్యలో అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని, ఆర్టీసీకి రాబడి పెరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా ఆర్టీసీ బస్టాండ్ ని ఆధునికరించేందుకు తగు ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం ఆదినారాయణ ఆర్టీసీ సీఐ కల్పన, రవి ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గానుగ పెంట కల్వర్టుకు భూమిపూజ



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** కొండాపురం మండలం గానుగ పెంట సమీపాన ఉన్న రోడ్డుకు కల్వర్టు నిర్మించుకునేందుకు గురువారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రోడ్డు ఏర్పాటు చేశారు కానీ గ్రామానికి సమీపన ఉన్న రోడ్డుకు ఎటువంటి ఏర్పాటులు చేయకుండా కల్వర్టు నిర్మించకుండా అలానే వదిలేసారని ఎద్దేవ చేశారు. ఈ విషయాన్ని గానుగ పెంట టిడిపి నాయకులు కిలారి నరేంద్ర ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఈ కల్వర్టు గ్రావెల్ రోడ్డును 42లక్షల రూపాయలకు శాంక్షన్ చేయించారని ఆయన తెలిపారు అలానే మండలంలో నిలిచిపోయి ఉన్న రోడ్లను కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవ తీసుకొని తూర్పుపాలెం రోడ్డు అలానే మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కల్వర్టు రోడ్డు త్వరితగతిన పూర్తి చేసి గ్రామస్తులకు అందించాలని ఆయన కోరారు. అనంతరం కాంట్రాక్టర్ బొట్లగుంట హరిబాబు మాట్లాడుతూ.. వీలైనంత తొందరగా పూర్తి చేసి గ్రామస్తులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు జాగర్లమూడి శ్రీనివాసులు మాజీ మండల కన్వీనర్ బొట్లగుంట హరిబాబు, పోలినేని మాల్యాద్రి పిఆర్‌డిఈ మణికుమార్ పిఆర్ఏఈ ఇన్‌చార్జ్ సల్మాన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడ నగరంలోని ఎన్.కన్వెన్షన్ నందు వింజమూరు మండలం, ఊటుకూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు గోరంట్ల మాల్యాద్రి కుమారుడు మనోజ్ కుమార్ వివాహ మహోత్సవం ఆనందోత్సాహాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదిస్తూ, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఐశ్వర్య సమృద్ధులతో నిండాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. కుటుంబాల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యత మరింత బలపడాలని, ఈ కలయిక రెండు కుటుంబాలకు ఆనందం తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## విశ్వరత్నంకు సూపరింటెండెంట్‌గా పదోన్నతి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్.విశ్వరత్నంకు ఉద్యోగోన్నతి పై సూపరింటెండెంట్‌గా బాధ్యతలను కేటాయిస్తూ కమిషనర్ వైఓ నందన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో కమిషనర్ నుంచి విశ్వరత్నం గురువారం ఉత్తర్వులు అందుకున్నారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ నిర్దేశించిన బాధ్యతలను పూర్తి చేయాలని కమిషనర్ ఈ సందర్భంగా ఆయనకు సూచించారు.

## పారిశుద్ధ్య కార్యక్రమం గురించి అవగాహన సదస్సు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ అదాని ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ పారిశుద్ధ్య నిర్వహణ అవగాహన సదస్సు గురువారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం గ్రామపంచాయతీలో గ్రామస్తులకు ఇంటి పరిసరాలు వీధులు, రోడ్లను ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలో తెలిపారు. విస్మరిస్తున్న చెత్తను పాడైన వస్తువులను గ్రామానికి దూరంగా ఉంచాలని తెలియజేశారు. ఇల్లు, పరిసర ప్రాంతాలను పారిశుద్ధ్యంగా ఉంచుకోవడం వల్ల రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉండవచ్చు అని సభలో పాల్గొన్న గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ అదేవిధంగా ఫౌండేషన్కు సంబంధించిన అధికారులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## గోపాలకృష్ణయ్య పాఠశాలలో ఘనంగా 'ఫ్రూట్ డే'

**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పెద్దూరులో ఉన్న శ్రీ గోపాలకృష్ణయ్య పాఠశాలలో కరస్పాండెంట్ నేల నూతల శ్రీధర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ఫ్రూట్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ హర్ష ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు పండ్ల యొక్క విశిష్టతను గూర్చి వివరించారు. పిల్లల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంచడం అలాగే పండ్ల యొక్క ప్రాముఖ్యతను గూర్చి తెలియజేయడం ఫ్రూట్ డే యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఆరోగ్యకరంగా ఉండాలంటే సీజన్లో పండే పండ్లను తినాలన్నారు. దీనివల్ల శరీరానికి కావలసిన పోషకాలు అన్ని సమపాళ్లలో లబిస్తాయన్నారు. జీవిత కాలం కూడా పెరుగుతుందన్నారు. అనంతరం చిన్నారులు డ్యాన్సులు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేఖ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.1.20 కోట్లతో అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

- లో వోల్టేజ్ సమస్యల క్రమబద్ధీకణకు
- 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ చార్జింగ్
- సూపరింటెండింగ్ ఇంజనీరు కె.రాఘవేంద్రం



నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ : వినియోగదారులకు లో వోల్టేజ్ సమస్యలు లేకుండా నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో కోటమిట్ట సబ్‌స్టేషన్‌లో రూ.1.20కోట్లు వెచ్చించి కీలకమైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం తెలిపారు. ఈ సందర్భంగా 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌కు చార్జింగ్ చేసిన ఆయన మాట్లాడుతూ.. కోటమిట్ట సబ్‌స్టేషన్‌లో గతంలో రెండు 5ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి, సుమారు 10వేల కిలోవాట్ల లోడుకు విద్యుత్ సరఫరా జరుగుతుండేదని, ఇటీవల కాలంలో ఈ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరగడంతో, ట్రాన్స్ ఫార్మర్లపై అదనపు భారంతో కూడిన లోడ్ నమోదవుతున్నట్లు అధికారులు గుర్తించారన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, లో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా క్రమబద్ధీకరించేందుకు ముందస్తు చర్యగా అందులోని ఒక 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో 8 ఎంవీఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు, విజయవంతంగా చార్జ్ చేయడం జరిగిందన్నారు. కొత్తగా ఒక 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు సుమారు రూ.1.20 కోట్ల వరకు వ్యయం అవుతుందని అధికారులు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించి ఈ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పనులను అత్యంత వేగంగానూ, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసినందుకు కృషి చేసిన ట్రాన్స్ ఫార్మర్ డివిజన్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలోని బృందాన్ని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ విద్యుత్ ఆపరేషన్, ట్రాన్స్ ఫార్మర్ డివిజన్ విభాగాలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మన్నేపల్లి శ్రీధర్, లక్ష్మీ నారాయణ, డిప్యూటీ ఇంజనీర్ టి.కిరణ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇంజనీరు సుప్రియ, అసిస్టెంట్ ఇంజనీరు నస్రుల్లా తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జలవనరుల శాఖలో ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

**లస్కర్లు, ఫిట్టర్లు, గేట్ ఆపరేటర్లు, పంప్‌ఆపరేటర్ల నియామకాలు చేపట్టాలి**
**బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి**



నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ : జల వనరుల శాఖలో అంతర్భాగమైన తెలుగు గంగ సర్కిల్ పరిధిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల తాలూకు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ కోరారు. గురువారం స్థానిక దర్గా మెట్ట వద్దనున్న తెలుగు గంగ సర్కిల్ కార్యాలయంలో పరిపాలన అధికారి చలపతికి వినతి పత్రం అందజేసినబిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పలు జల ప్రాజెక్టులలో 7227 లస్కర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అసెంబ్లీలో ప్రకటించారన్నారు. వాస్తవానికి లస్కర్లు, ఫిట్టర్లు, గేట్‌ఆపరేటర్లు, పంపు ఆపరేటర్లు కలిసి 10వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. జీవో నెంబర్ 98 ప్రకారం ప్రాజెక్టుల ముంపు నిరుద్యోగులకు ఇంటికొక ఉద్యోగం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బ్రిటిష్ కాలం నుండి 140 ఏళ్ళ పాటు 2000వ సంవత్సరం నాటి వరకు లస్కర్లు పర్మినెంట్ ఉద్యోగులుగా విధులు నిర్వహించారన్నారు. ప్రభుత్వాలు అవుట్‌సోర్సింగ్ విధానం మొదలు పెట్టినప్పటి నుండి రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్వహణలో భారీ లోపం ఏర్పడిందన్నారు. నిర్వహణ సిబ్బంది లేక పోవడంతో డ్యామ్‌ల గేట్లు కొట్టుకుపోవడం, కాలువల్లో షట్టర్లు ఊడిపోవడం, వరదల సమయంలో డ్యామ్ గేట్లు బిగుసుకుపోవడం వలన వందలాది కోట్ల రూపాయలలో వ్యవసాయ రంగానికి నష్టం జరిగిందన్నారు. గతంలో లాగే లస్కర్లు, ఇతర ఆపరేటర్ల పోస్టులను ముంపు నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చి శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఉపాధిహామీలో జరిగిన అవినీతిపైన నేడు రౌండ్ టేబుల్ సమావేశం



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రేపు జిల్లాలో ఉపాధిహామీలో జరిగిన అవినీతిపైన అదే విధంగా మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి కొత్తగా తీసుకొచ్చిన వీబి జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలనే అంశం పైన అన్ని ప్రజా సంఘాల తోటి స్థానిక సంతపేటలోని రామ కోటయ్య భవన్లో రేపు ఉదయం 10గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.లీలా మోహన్ నందిపోగు రమణయ్యలు మాట్లాడుతూ.. జిల్లాలో దాదాపు అన్ని మండలాలలో లక్షల్లో అవినీతి జరిగిందని సామాజిక తనిఖీల్లో బయటపడిన అవినీతిని రికవరీ చేయడం లేదని అవినీతి చేసిన అధికారులను ఉపేక్షిస్తూ వాళ్లకు ఎటువంటి పనిష్మెంట్ లేకపోవడం వలన సంవత్సరం సంవత్సరానికి లక్షల నుంచి కోట్లు అవినీతి జరుగుతుందని దీని నివారించాలంటే కచ్చితంగా అవినీతికి పాల్పడే అధికారుల పై చర్యలు తీసుకోవాలని దీనిపైన రేపు సమావేశం లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని వారు తెలిపారు. అదేవిధంగా మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పార్లమెంట్ సభ్యులకు సంబంధం లేకుండా మూజువాణి ఓటుతో కొత్త పథకాన్ని విబిజీ రామ్‌జీ పేరు తోటి తీసుకురావడం జరిగింది. దీనిలో అనేక అవకతవకలతోపాటు గ్రామీణ ప్రజలకు సంజీ వనిగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని తీసేసి దీన్ని తీసుకు రావడం ద్వారా ప్రజలు తీవ్రంగా నష్టపోతారని వారు పేర్కొన్నారు. ఈ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించే వరకు పోరాటాలను ఉధృతం చేసే దానికి ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ పాల్గొంటారని అదేవిధంగా జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, మహిళా సమాఖ్య జిల్లా కో కన్వీనర్ శిరీషలు పాల్గొన్నారు.

## ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కలిగిరి, మేజర్‌న్యూస్ : కలిగిరి పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అర్హత కలిగిన విద్యార్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అన్నవరపు శ్రీనివాసులు తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదో తరగతి చదువుతూ ఉండాలి. ప్రవేశాలు ప్రవేశ పరీక్ష ఆధారంగా నిర్వహించబడతాయని పేర్కొన్నారు. దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది.దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ, ప్రవేశ పరీక్ష తేదీ తదితర వివరాలు పాఠశాల నోటిఫికేషన్‌లో అందుబాటులో ఉంటాయి. మరిన్ని వివరాలకు పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## వీఆర్వోకు పదోన్నతి..



వరికుంటపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని తూర్పురొంపి దొడ్ల సచివాలయంలో గ్రేట్ 5 వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న కంచుపటి మనోహర్‌కి గ్రేట్1 వీఆర్వోగా పదోన్నతి పొందినట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 2019 గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగాలలో గ్రేట్ 5 వీఆర్వోగా విధులలో చేరగా అతి తక్కువ కాలంలో పదోన్నతి రావడంపై గ్రామస్తులు వ్యక్తం చేశారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం చూపి సేవలందించే వ్యక్తి మనోహర్ అని కొనియాడారు.

## వేలం కేంద్రానికి కొత్త అధికారిగా జి.రాజశేఖర్



కలిగిరి, మేజర్‌న్యూస్ : కలిగిరి పొగాకు వేలం కేంద్రానికి నూతన వేలం నిర్వహణ అధికారిగా జి.రాజశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పొగాకు బోర్డు సిబ్బంది బదిలీలలో భాగంగా డీసీపల్లి పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారిగా పనిచేస్తున్న ఆయనను కలిగిరి వేలం కేంద్రానికి బదిలీ చేసినట్లు అధికారులు తెలిపారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొని నూతన వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వేలం ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వేలం ప్రక్రియ సజావుగా సాగేందుకు రైతుల సహకారం అవసరమని కూడా పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం



బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో గురువారం మెడికోవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో, వి సేవా ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రక్త పోటు పరీక్ష, రక్తంలో చక్కెర స్థాయి, ఈసీజీ, సంపూర్ణ రక్త పరీక్ష, పాప్ స్మియర్ వంటి తదితర పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ శానిటేషన్, వాటర్, ఎలక్ట్రికల్, మెప్మా సిబ్బంది అదేవిధంగా వారి కుటుంబ సభ్యులు ఈ వైద్య శిబిరంలో ఉచితంగా నిర్వహించే అన్ని పరీక్షలను చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. మెడికోవర్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్, వి సేవా ఫౌండేషన్‌లు సంయుక్తంగా ఈ మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ తరఫున వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు బెలుం మల్లారెడ్డి, రాచూరి సత్యం, మెప్మా సిటి నర్మద, డాక్టర్ మంజూష పడమట, డాక్టర్ కిరణ్మయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పిదాలను పునరావృత్తం చేయకండి

- అనర్హులకు కేటాయించిన ఇళ్ల పట్టాలు రద్దు చేయండి
- బిల్లులు డ్రా చేసుకొని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి
- పేదల ఇంటి స్థలాల కోసం ప్రభుత్వ భూములను గుర్తించండి
- హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీక్ష



**కోవూరు, మేజర్‌న్యూస్ :** రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని అర్హులైన నిరుపేదలకు త్వరితగతిని ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో హౌసింగ్, రెవెన్యూ అధికారులతో ఆమె కోవూరు నియోజకవర్గ పరిధిలో ఇళ్ల నిర్మాణం, ఇంటి స్థలాలకు సంబంధించిన పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా గిరిజనులకు 1,000 పక్కా గృహాలు మంజూరై ఉన్నాయని ఇళ్ల నిర్మాణం కోసం మండలాల వారీగా భూసేకరణ చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాలు, పక్కా ఇళ్ళు పొందిన లబ్ధిదారులను గుర్తించి వారు పొందిన ఇంటి స్థలాలు, పక్కా ఇళ్ళు రద్దు చేసి అర్హులైన పేదలకు యివ్వాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో వేసిన లే అవుట్లలో లబ్ధిదారులతో మాట్లాడి అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడంతో పాటు ఖాళీ ప్లాట్లు అర్హులైన పేదలకు పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. పేదల పక్కా ఇళ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడడంతోపాటు బిల్లులు డ్రా చేసుకొని అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టర్లపై చట్టపర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. కోర్టు వివాదాల కారణంగా ఇంటి పట్టాల పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని స్థానిక నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని సామరస్యంగా పరిష్కరించాలని కోరారు. ఇళ్ళు లేని నిరుపేదలకు పక్కా ఇళ్ళు, ఇంటి స్థలాల మంజూరులో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హెచ్చరించారు. ప్రధాన మంత్రి గ్రామీణ రోజ్ గార్ యోజన 2.0 ద్వారా నియోజవర్గ వ్యాప్తంగా 9వేల 73 మంది లబ్ధిదారులు ఎంపికై వున్నారని ఇళ్ల నిర్మాణాలకు త్వరలోనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టబోతున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంచార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్ రావు, హౌసింగ్ డీఈ వెంకటరత్నం, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లు, తహసీల్దారులు, బుచ్చి మున్సిపల్ కమీషనర్ డి.బాలకృష్ణ, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, ఏంఎస్‌ఎంఈ డైరక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు ఇందుకూరుపేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి ఇతర టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను మౌలిక వసతులు కరువు



- మిన్నల్లులతో ముప్పు.. విద్యార్థులకు దద్దుర్లు
- కాలపుత్యాలు తీర్చుకునేందుకు చెట్ల పొదల్లోకి
- మరుగుదొడ్లు లేక విద్యార్థుల అవస్థలు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఎన్ని ప్రభుత్వాలు మారినా విద్య కోసం పలు అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పడం తప్ప ఆచరణలో విఫలమయ్యారని చెప్పవచ్చు. కనీసం ఆ ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు పడుతున్న అవస్థలే అందుకు నిదర్శనం. అదో ప్రభుత్వ పాఠశాల పెదపిల్లలు చదువుతున్న బడి. ఒకటొచ్చినా రెండొచ్చినా ఇంటికి వెళ్లాల్సిందే.. లేదంటే చెట్ల పొదల్లోకి వెళ్లాల్సిందే. ఈ పరిస్థితి మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి మజర గ్రామమైన బిసి కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న దుస్థితి ఇది. మర్రిపాడు విద్యాశాఖ మండల పరిధిలో ఉన్న ఈ పాఠశాలలో 20 మంది విద్యార్థులు చదువుతున్నారు ఒకటో తరగతి నుంచి 5వ తరగతి చరకు చదువుతున్న వీరికి ప్రతిరోజు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీరికి తోడు అంగన్వాడీ పిల్లలు కూడా పక్క గదిలో ఉన్నారు. ఈ పాఠశాలలో కనీస సదుపాయాలు లేకపోవడంతో బాలికలు,బాలురు ఇబ్బందిపడుతున్నారు. బడికి పక్కనే ఉన్న మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకోవడంతో బాత్‌రూంకు వెళ్లలేని పరిస్థితి. ఒకవేళ విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవాలంటే ఇంటికి.. లేదంటే చెట్ల పొదలలోకి వెళ్లాల్సిందే. రెండేళ్ల క్రితం బాత్‌రూంలు నిర్మించి అసంపూర్తిగా నిలిచిపోయింది. చుట్టూ ప్రహరీ ఉన్న మధ్యలో పడిపోయి ఈ పరిస్థితి వచ్చింది. త్రాగడానికి నీటి సౌకర్యం లేదు బోరింగ్‌కు బిగించిన మోటార్ చెతిపంపు రెండు పని చేయడం లేదు సింటెక్స్ ట్యాంక్ ఉపయోగంలో లేదు టీచర్ సొంత ఖర్చులతో పైప్ లైన్ వేసి విద్యార్థులకు దాహం తీర్చుతుంది. చుట్టూ చెట్ల పొదలు ఉండటంతో మిన్నల్లులు విపరీతంగా చేరి విద్యార్థులను కుట్టడంతో శరీరం పై దద్దుర్లు పుట్టి విపరీతమైన దురద తో ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి.ఈ మరుగుదొడ్లకు వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థుల కు నీటి వసతి కల్పించి పడిపోయిన పహరి కట్టించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# 240 అభివృద్ధి పనుల్లో 191 పనులు పూర్తి

## 60 రోజుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందిస్తాం




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో 38వ డివిజన్ టక్కేమిట్టలో 70 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న డ్రైన్ పనులను కూటమి నాయకులతో కలిసి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ తదితరులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా దర్బార్ లో వచ్చిన సమస్య, స్థానిక ప్రజల కోరిక మేరకే ఈ డ్రైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 38వ డివిజన్ అభివృద్ధికి 5కోట్ల రూపాయలు నిధులు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాసరి అమృత, 38వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు వినోద్ రెడ్డి, కో క్లస్టర్ ఇంచార్జ్ విష్ణు ప్రియ, టిడిపి నాయకులు దాసరి రాజేష్, రియాజ్, అనిల్ కుమార్, బషీర్, సంధాని, అహ్మద్, కరిముల్లా, పరివేశ్, గౌస్, సాయి, గౌస్, మహేష్, కాజు, బాబు భాయ్, రాజేశ్వరి, సునీత, మంగమ్మ, అభిదా, మల్లికా, సరోజనమ్మలు పాల్గొన్నారు.

## నర్సింగ్ పూర్వ విద్యార్థినులకు 'కాన్వకేషన్'

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బొల్లినేని నర్సింగ్ కళాశాలలో గురువారం బీఎస్‌సీ నర్సింగ్ జనరల్ నర్సింగ్ విద్యార్థినులకు 'క్యాపింగ్, క్యాంప్ లైటింగ్ మహోత్సవ వేడుకలు, పూర్వ విద్యార్థినులకు 'కాన్వకేషన్' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కిమ్స్ ఆసుపత్రి నుంచి డాక్టర్ టి మోహనసాయిరూప, ముఖ్యఅతిథిగా డాక్టర్ బీవీఎస్ ఆశాలత (ప్రిన్సిపల్ ప్రభుత్వ నరింగ్ కళాశాల (ఏసిఎస్ఆర్)నెల్లూరు, గౌరవ అతిథిగా డాక్టర్ యన్ రోహిణి ప్రియలక్ష్మి కిమ్స్ ఆసుపత్రి ప్రత్యేక అతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంకు గిరినాయుడు, శివమాల, డాక్టర్ ఎ.అశోక్ (పిన్సిపల్) బొల్లినేని నరింగ్ కళాశాల వారి చేతుల మీద ఘనంగా ఈ కార్యక్రమం అందరి అతిరథమహారధుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ముఖ్య అతిదులు విద్యార్థినిలకు చక్కటి ఉపన్యాసాలతో, ఆశీర్వచనాలతో వెలిగించి వారికి ఇచ్చారు. కళాశాల యందు ఎన్నో సంవత్సరములుగా విధ్యార్థులు ఎన్నో ప్రదేశాల నుంచి వచ్చి ఇక్కడ విద్యని అభ్యసించి డాక్టర్ ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం నిర్వహించిన స్వర్ణ పథాలతో మన పూర్వ విద్యార్థి అయిన పి.గోపిచందన గోల్డ్ మెడల్‌ని సాధించారు. అనంతరం విద్యార్థులు వివిధ భాషల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కళాకాంతుల మధ్య 'మిస్ బొల్లినేని'ఒక ప్రత్యేక కార్యక్రమంగా ఆకర్షణీయంగా నిలిచింది. పిల్లలు నర్సింగ్ రంగాలలో రాణించి ఎంతో మంది ఉత్తీర్ణులు అయి బయటకి వెళ్లి వివిధ దేశాలలో ఉద్యోగాలు చేస్తు ఎంతో మందికి సేవలను అందిస్తు దేశ సేవమె లక్ష్యంగా పని చేస్తున్నారు.

## కావలి ఇన్‌చార్జ్ ఆర్డీఓగా కె.రాజశేఖర్



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోల నియామకంలో అవకతవకలు జరిగాయని కొంతమంది న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది. అయితే ఆ న్యాయస్థానం గత ప్రభుత్వంలో జరిగిన నియామకాన్ని రద్దు చేస్తూ ప్రాధాన్యం లేని పోస్టులకు వారిని ప్రస్తుతం బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కావలి గతంలో ఆర్డిఓగా పనిచేసిన సన్నీ వంశీకృష్ణ బదిలీ కావడం జరిగింది. వారి స్థానంలో కొత్తగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అయిన కే.రాజశేఖర్ కావలి ఆర్డిఓగా కూడా ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఇన్‌చార్జ్ ఆర్డీఓగా కే.రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు.

## 3వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక 3వ డివిజన్ మల్లె తోట ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెల్ ఫోన్ టవర్ నిర్మాణాన్ని గురువారం పరిశీలించారు. నిర్మాణంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. సెల్ ఫోన్ టవర్ వల్ల స్థానికంగా తలెత్తే ఇబ్బందులను పరిశీలించి అనుమతులు మంజూరు చేసేందుకు పునః పరిశీలించాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను, సర్వేయర్ ను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దీక్షలకు మద్దతు తెలపాలని వినతి




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా విద్యాశాఖలో ఉన్నత అధికారుల హోదాలో అగ్రకులాల పెత్తందారులు కలిసి దళిత కులాలకు చెందిన ఉపాధ్యాయులపై వ్యక్తిగత కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని, దీనికి నిరసనగా దీక్షలు చేపడుతున్నామని వీటికి మద్దతు తెలపాలని దళిత గిరిజన హక్కుల పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, ఆల్ ఇండియా పోస్టల్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు దుడ్డు రమేష్ బాబు కోరారు. ఈ మేరకు గురువారం నెల్లూరు నగరంలో ఉన్న భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) కార్యాలయంలో ఆ పార్టీ నేతలు సిపిఐ నగర్ కార్యదర్శి సయ్యద్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పి లీల మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపోగు రమణయ్య ను కలిసి విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు ప్రయోజనకరంగా మోటివేషన్ తరగతులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరంగా ఉండేలా బహుముఖప్రజ్ఞాశాలి, విశ్రాంత ఉపాధ్యాయుడు వెలిశెట్టి నారాయణరావు నిర్వహించిన మోటివేషన్ తరగతులు సాగాయి. తెల్లపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నలగండ్ల శ్రీనివాసులు విన్నపం మేరకు నారాయణరావు తరగతులు నిర్వహించారు. దాదాపు 500చోట్ల విద్యార్తులకు గొప్పమోటివేటర్, ఉపన్యాసకులు నారాయణరావు తన స్వంత ఖర్చులతోనే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తుండగా ఇతర జిల్లాల వారు కూడా ఆయనను ఆహ్వానిస్తుంటారు. విద్యార్థులకు అవసరమైన విజ్ఞానసముపార్జన, అందుకు తగిన ఆలోచనావిధానం, పరిక్షలకు ఏవిధంగా సమాయత్తం కావాలి, అభ్యాసం ఎలాసాగాలి అనే అంశాల గురించి అనేక వివరాలతో, ప్రముఖుల జీవితవిశేషాలతో, రచనలు, కవితలతో నారాయణరావు తరగతులు నిర్వహించారు. ఎంతో ప్రయోజనకరమైన వివరాలను తన ప్రసంగంలో వివరించారని, ఎంతో ఉపయోగకరమని విద్యార్థులు, ఉపాధ్యాయులు కరతాళధ్వనులతో



తెలిపారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయబృందం నారాయణరావును శాలువాలు,పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భావన డయా బెస్ట్ రైస్‌ను ఆదరించండి



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** భావన డయా బెస్ట్ రైస్ అని, ప్రతి ఒక్కరు ఆదరించాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకుడు పందిటి సుబ్బయ్య విజ్ఞప్తి చేశారు. మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పల్లాల శ్రీనివాసులు, పల్లాల వాణి భావన డయా బెస్ట్ రైస్ నెల్లూరు డిస్ట్రిబ్యూటర్‌గా తీసుకొని గాదం రోశయ్య నగర్‌లో గురువారం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పందిటి సుబ్బయ్య

## నెల్లూరులో నూతన బ్రాంచ్ ఏర్పాటు

మాట్లాడుతూ.. మామూలు బియ్యం తినడం వల్ల షుగర్ అమాంతం పెరుగుతుందనే ఉద్దేశ్యంతో ఎంతోమంది భోజనం చేయడం మానేశారన్నారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని కోరుకునే భోజన ప్రియులకు భావన డయా బెస్ట్ రైస్ ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. అనంతరం మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు మాట్లాడుతూ.. డయా బెస్ట్ రైస్ చైర్మన్ సుధీర్ షుగర్ పేషెంట్ల కోసం ఈ రైస్‌ను అందుబాటులోకి తెచ్చారని, విషెస్ ఆధరణతో మంచి ఫలితాలు సాధించారన్నారు. నెల్లూరు జిల్లాలో షుగర్ వ్యాధిగ్రస్తులను దృష్టిలో ఉంచుకొని భావన డయాబెస్ట్ రైస్‌ను తాము అందుబాటు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ బియ్యం రుచికరంగా ఉంటాయని, శరీరానికి అవసరమైన అంత మాత్రమే గ్లూకోజ్‌ను ఈ రైస్ విడుదల చేస్తాయన్నారు. నెల్లూరులో 3 మాసాల క్రితం డయా బెస్ట్ రైస్‌ను ప్రారంభించామని, మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు కుడుముల సుబ్బారావు, మాల మహానాడు నాయకులు వాదనాల వెంకటరమణ, ఆనందరావు, బాబు, జాలాది శ్రీనివాసులు, డానియల్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరిక్షలు..950మంది హాజరు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 3కేంద్రాల్లో గురువారం ద్వితియఇంటర్మీడియట్ పరిక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. మొత్తం 980మందికి గాను 950మంది పరిక్షకు హాజరుకాగా 30మంది గైర్హాజరయ్యారు. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఏర్పాటుచేసిన పరిక్షాకేంద్రంలో జనరల్ విద్యార్థులు 294మందికిగాను 288మంది హాజరుకాగా, 6మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ విద్యార్థులు 127మందికిగాను 119మంది హాజరుకాగా 8మంది గైర్హాజరయ్యారు. ఈసెంటర్‌లో ఛీఫ్‌సూపర్నెంట్‌గా కె.వాణిశ్రీ, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా కె.పెంచలయ్య వ్యవహరించారు. ప్రియదర్శిని కాలేజి సెంటర్‌లో 244మందికిగాను 238మంది హాజరుకాగా 6మంది గైర్హాజరయ్యారు. చీఫ్ సూపర్నెంట్‌గా ఎం.శివప్రవీణ, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా డి.భానుమిత్రలు వ్యవహరించారు. బిఎస్ఆర్ జూనియర్‌కాలేజి సెంటర్‌లో 315మందికిగాను 305మంది హాజరుకాగా 10మంది గైర్హాజరయ్యారు. చీఫ్ సూపర్నెంట్‌గా



ఐ.శిరీషా, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా సి.హెచ్.జనార్ధన్‌లు వ్యవహరించారు. పరిక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్ఐ షేక్ జిలానీ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మార్చి 1 అఖిల భారత యాదవ మహాసభ విస్తృతస్థాయి సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అఖిల భారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని మార్చి 1న నెల్లూరు ఆమని గార్డెన్స్‌లో సాయంత్రం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి విరపు లలితా రామ్ తెలియజేశారు. నెల్లూరు బాలాజీ నగర్ లోని కార్యాలయంలో వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో యాదవులందరినీ చైతన్యవంతం చేసి ఒక తాటిపైన నడిపించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక నిర్ణయించేందుకు ఈ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తమ సంఘ జాతీయ అధ్యక్షుడు బుసగాని లక్ష్మయ్య యాదవ్ హాజరవుతారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా యాదవులందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఉడతా శైలజ యాదవ్, నగర మహిళా అధ్యక్షురాలు దువ్వూరు అరుణమ్మ, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పెయ్యాల పవన్, జిల్లా అధికార ప్రతినిధి సుబ్రమణ్యం, యువజన కార్యదర్శి శ్రీనివాస అఖిల్ యాదవ్, రాజేష్ ఉడతా వెంకట సుబ్బమ్మ, నందిని యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహితంగా గ్రామం ఉండాలి

● ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే.త్రివేణి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ రహితంగా బ్రహ్మ దేవి గ్రామంలోని ఆ దిశగా గ్రామస్తులు కూడా సహకారం అందించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే.త్రివేణి అన్నారు. జాతీయ సేవా పథకం ఎన్ఎస ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు బుధవారం ప్లాస్టిక్ నిర్మూలన అంశంపై ప్లాస్టిక్ తొలగించే కార్యక్రమాన్ని మత్స్య కళాశాల బిఎఫ్ఎస్‌సి చివరి సంవత్సరం విద్యార్థులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఉన్న చెత్తను ఏరి వేశారు. పర్యావరణం బాగుండాలంటే ప్లాస్టిక్ వినియోగం ఉండకూడదని ప్రోగ్రాం ఆఫీసర్ ఉన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ అనుమతులు పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక 6వ డివిజన్ స్టోన్ హౌస్ పేట ప్రాంతంలో ఒక భవనానికి సంబంధించిన అసెస్మెంట్ డిమాండ్, టౌన్ ప్లానింగ్ నిర్మాణ అనుమతులను పరిశీలించారు. స్థానికంగా ఉన్న డ్రైన్ కాలువలలో జరుగుతున్న పూడికతీత పనులు, సిల్ట్ వ్యర్థాల ఎత్తివేత క్రమం తప్పకుండా జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక 52వ డివిజన్ రంగనాయకులపేట ప్రాంతంలో జరుగుతున్న సివిల్ వర్క్‌లను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎండ్ టు ఎండ్ సి.సి రోడ్డు నిర్మాణ పనులను అత్యంత నాణ్యతతో, నిర్దేశించిన సమయంలో పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలిగిరిలో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కలిగిరిలో గురువారం ఏపీ మార్క్‌ఫెడ్ మరియు డిసిఎంఎస్ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని కలిగిరి శివారులోని వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం క్వింటాలుకు రూ. 5,875 చొప్పున రైతుల నుంచి శనగలను కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించవచ్చని ఆయన సూచించారు. ఏడీఏ శేషగిరి మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రంలో పంట అమ్మాలంటే రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకుని ఉండాలని స్పష్టం చేశారు. మండలంలోని రైతులకు ఈ-క్రాప్ నమోదు కోసం నేటితో చివరి తేదీ అని, ఇంకా నమోదు చేయని వారు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం టీడీపీ నాయకులు బిజ్జం కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సతీష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ జహీర్, ఏఈఓ చిరంజీవి, విఏఏలు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో కృష్ణచైతన్య యూనివర్సిటీ ఫస్ట్

## విద్యార్థును అభినందించిన డైరెక్టర్స్



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 3, 5వ సెమిస్టర్ల ఫలితాల్లో కృష్ణచైతన్య కళాశాల విద్యార్థులు అన్ని కోర్సులలోను, గ్రూపులలోను యూనివర్సిటీ టాప్ మార్కులు సాధించి విజయదుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ డాక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి, పి.రానా ప్రమోద్‌రెడ్డి మాట్లాడుతూ.. మా విద్యార్థులు బీఎస్సీ, బి.కాం, బీబీఏ, బీసీఏ, 3, 5వ సెమిస్టర్లలో యూనివర్సిటీ టాప్ మార్కులు సాధించారని తెలియజేశారు.

**అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు :**

బీఎస్సీ 3వ సెమిస్టర్లో యూనివర్సిటీ టాపర్ బి.శ్రీజ 99.9శాతం, ఎం.రేఖా, షేక్. రుక్సానా 98.1శాతం. బీఎస్సీ గ్రూపులో 5వ సెమిస్టర్లో యూనివర్సిటీ టాపర్ ఎస్. సాయి ప్రణతి 99.12శాతం, కె.భాను ప్రసాద్ 99శాతం, వి.హరిత, వి.జ్ఞానేశ్వరి, సయ్యద్, అర్షియా, వి.సాయి దివ్యా 98.2శాతం. బి.సి.ఏ., 3వ సెమిస్టర్లో యూనివర్సిటీ టాపర్ టి.పావని 98శాతం, జి. హర్షిత, జి.రోహిణి, సి.హెచ్. గురు హేమంత్ కుమార్, సి.హెచ్. అక్షయ 97శాతం. బీసీఏ 5వ సెమిస్టర్లో యూనివర్సిటీ టాపర్ కె.శివ కేశవ 97శాతం, పి.సిందూజా, కె.మోహన కృష్ణ 96.2శాతం. బి.కాం, 3వ సెమిస్టర్లో యూనివర్సిటీ టాపర్ జి.హరిప్రియా 93శాతం, ఎం.ప్రభావతీ, డి.వైశాలి 92శాతం. బి.కాం., 5వ సెమిస్టర్లో యూనివర్సిటీ టాపర్ పి.శ్రావణి, కె.సుస్మితా 94శాతం, షేక్. తౌసిఫా 92శాతం. బీబీఏ 3వ సెమిస్టర్లో టాపర్ బి.దివ్య శ్రీ 93శాతం, పి.రుక్మిని వినీల, పి.అక్షిత 91శాతం. బీబీఏ 5వ సెమిస్టర్లో టాపర్ యు.వాణి, వి.సాయి వర్షిత 95శాతం, వి.సాయి కార్తీక 94శాతం మార్కులు సాధించి యూనివర్సిటీ పరిధిలో విజయదుందుభి మ్రోగించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ డాక్టర్ ఆర్.వి.కృష్ణారెడ్డి, పి.రానా ప్రమోద్‌రెడ్డి, డీన్ బి.సుధారాణి, అడ్మిన్ డీన్ సి.రామాంజనేయులురెడ్డి, ప్రిన్సిపల్ ఎస్.నాగయ్య, డాక్టర్ పి. రఘు కుమార్, వైస్ ప్రిన్సిపల్స్ ఇ.రమణయ్య, ఏ.రాజేశ్ రెడ్డి, బి.వెంగళరెడ్డి, బి.సుధాకర్ బాబు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నైపుణ్యాల శిక్షణ బహుళప్రయోజనకరం : ఆర్డీఓ






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నైపుణ్యాలతోకూడిన శిక్షణ పొందడం బహుళ ప్రయోజనకరమని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. ఆత్మకూరులో స్రెడ్‌స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నైపుణ్యశిక్షణ మరియు సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని కార్పెంటర్లకు నిర్వహించగా గురువారం కార్యక్రమంలో ఆర్డీవో పావని పాల్గొని ప్రసంగించారు. 3రోజులపాటు ఇచ్చే ఈ శిక్షణతో తమ వృత్తిలో నైపుణ్యత పెంపూందించుకోవడంతోపాటు అటు స్వయం ఉపాధి, ఇటు ప్రభుత్వ భీమాసదుపాయం లభిస్తాయని ఆర్డీవో పేర్కొన్నారు. రోజువారీ సాంకేతికశిక్షణ వడ్రంగ పద్ధతులు పనిముట్లు నాణ్యతాప్రమాణాలు, భద్రత నిబంధనలు, నమూనా ఉత్పత్తి అభివృద్ధిపై ప్రయోగాలు గురించి రీసోర్స్‌పర్సన్ కె.విక్టోరియాద్వారా శిక్షణ ఇచ్చారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొనే కార్పెంటర్‌కు జీవితభీమాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బ్యాంకులద్వారా రుణాలు, పాలసీలు లభిస్తాయన్నారు. శిక్షణ ముగింపుసమావేశంలో పాలసీబాండు, నైపుణ్యవృత్తి టూల్ కిట్‌లను ఉచితంగా అందజేస్తామన్నారు. ఈశిక్షణలతో ముందస్తు అభ్యాసాన్ని గుర్తించడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం, జీవనోపాధిని మెరుగుపరుచుకోవడంకు దోహదపడతుందని ఆర్డీవో పావని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్రెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాగాల శ్రీహరి, స్తానిక ఎస్‌ఐ జిలాని, స్థానిక స్టేట్‌బ్యాంక్ మేనేజర్ షేక్ మున్వర్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, తెలుగుదేశం నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ ఏయి శ్రీనివాసులురెడ్డి, నవజీవన్ ఈడి లావణ్య, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కుప్పయ్య, 60మంది కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో లా పరీక్షా కేంద్రాలపై వీసీ తనిఖీ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వీఎస్‌యూ పరిధిలో నిర్వహిస్తున్న లా (న్యాయశాస్త్ర) పరీక్షలను వైస్ ఛాన్సలర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఆయన పరీక్షల నిర్వహణ, పారదర్శకత, క్రమశిక్షణ, నాణ్యతా ప్రమాణాల అమలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్షా హాలుల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును సమీక్షిస్తూ, విద్యార్థుల హాజరు నమోదు విధానం, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణపై అధికారులతో చర్చించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కాపీయింగ్ వంటి మాల్‌ప్రాక్టీస్ ఘటనలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల సిబ్బంది, ఇన్విజిలేటర్లు తమ బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు.విశ్వవిద్యాలయ ప్రతిష్టను దృష్టిలో ఉంచుకుని పరీక్షల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా సాగాలని వీసీ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, పరీక్షల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## రంగడి బ్రహ్మోత్సవాల అంకురార్పణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానము నందు బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమంలో భాగంగా గురువారం పుణ్యాహవాచనం, విస్వక్సేనారాదన, మృత్ సంగ్రహణ, స్వామి వారికి ఉత్సవమూర్తులకు రక్షాబంధనం, సోమ కుంభ ప్రతిష్ట, గరుడ ధ్వజ పర్తిష్ట, అంకురార్పణ హోమం, మొదలు కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగింది. ఉభయకర్తలుగా ఆనం గోపాల కృష్ణారెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, ఫెస్టివల్ కమిటి సభ్యులు లెక్కల వెంకట రెడ్డి, రంగాచారి వెంకటేష్, వీరెపల్లి పద్మజ,దేవస్థాన సిబ్బంది, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ను కలిసిన రామ్ కుమార్ రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాజంపేట మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ మనవడు ఏపీఐఐసి మాజీ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొనడానికి గురువారం నెల్లూరుకు విచ్చేసిన వైఎస్‌ఆర్సిపి పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వీపీఆర్ దంపతులతో నూతన మేయర్ సుజాత భేటీ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు కార్పొరేషన్ మేయర్‌గా నూతనంగా ఎన్నికైన దేవరకొండ సుజాత దంపతులు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీసులు అందుకున్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం నగరంలోని విపిఆర్ నివాసంలో వేమిరెడ్డి దంపతులను కలిసిన ఆమె.. వారిని శాలువాతో సత్కరించి ఆశీసులు అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్‌కు విపిఆర్ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేసి కార్పొరేషన్ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లాలన్నారు.

## జగన్‌కు విక్రమ్ ఘనస్వాగతం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరుకు విచ్చేసిన వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఘనంగా స్వాగతించారు. నెల్లూరులో ఓ వివాహకార్యక్రమంలో పాల్గొనేందుకు జగన్మోహన్‌రెడ్డి విచ్చేశారు. ఆయనకు శాలువా, పుష్పగుచ్ఛం అందజేసిన విక్రమ్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆత్మకూరులో రాజకీయాలు, పార్టీపరిస్థితులు గురించి రెండు నిముషాలు వారిరువురు చర్చించకున్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరుకు చెందిన పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.